“ముందుగా తొలి పంక్తిని భర్తీ చేయండి. తర్వాత దాని వెనక పంక్తిని భర్తీ చేయండి. ఏమైనా వెలితి ఉంటే అది వెనక పంక్తిలోనే ఉండాలి.”

అనస్ ఇబ్నె మాలిక్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి
వసల్లం ఇలా పలికినారు: “ముందుగా తొలి పంక్తిని భర్తీ చేయండి. తర్వాత దాని వెనక పంక్తిని భర్తీ చేయండి. ఏమైనా వెలితి ఉంటే అది వెనక పంక్తిలోనే ఉండాలి.” [ప్రామాణికమైన హదీథు] [అబూ దావూద్ మరియు అన్నసాయీ నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం జమాఅత్ తో నమాజు చేసే పురుషులను ముందుగా తొలి పంక్తిని, తర్వాత దాని వెనుక పంక్తిని, ఇదే విధంగా (మిగతా పంక్తులను) భర్తీ చేయమని ఆదేశించారు. ఒకవేళ ఏదైనా పంక్తిలో వెలితి ఉంటే, ఆ వెలితి చివరి పంక్తిలో మాత్రమే ఉండాలి.

https://www.sunnah.global/hadeeth/te/show/65738